# మొనాలిసా

**- తనికెళ్ళ భరణి**

మరి మా మాస్టార్‌కి తెలుసో తెలియదో గానీ... పీజీ డిప్లొమా స్టూడెంట్స్‌ంతా ఆయనికి... మారుపేరు పెట్టుకున్నాం.

మొనాలిసా అంత అందగాడు కదా... అందుకే ఆ ముద్దుపేరు...!

...మొదటిసారి కాలేజీలో ఇంటర్వ్యూకెళ్లినప్పుడు

నా పాస్‌పోర్టు సైజు ఫొటో చూశారు...!

పెరిగిన గెడ్డం... చిన్న విలన్ లుక్కు ...

ఇలాంటి వెధవ వేషాలు... నా దగ్గర కుదరవ్.. Understand అన్నారు ఇంగ్లీషులో..!

తలూపా... తెలుగులో...

- అక్కడే ఫస్ట్ స్ట్రోక్...!!

...మొదలి నాగభూషణశర్మగారు...

రాజా రామ్‌దాస్ గారు...

చాట్ల శ్రీరాములు గారు

ముగ్గురు... నాటకరంగం పాలిట త్రిమూర్తులు...

వారిలో ఇద్దరు లేరు... A great loss..!!

...మొదలివారు కఠినమైన విషయాలను కూడా మృదువుగా చెప్తారు...

అంటే నవ్వుతూ... శాసించేస్తారు...!!

ఆయన ఆంధ్రాంగ్ల పండితుడు... తమాషా ఏంటంటే ఇంగ్లీషు... మాట్లాడితే మధ్యలో తెలుగు రాదు... తెలుగు మాట్లాడితే మధ్యలోకి ఇంగ్లీషు రాదు...

- రెండేళ్ల పాటు... మాతో కలిసిపోయి ఎన్నో నాటకాలు... ఎన్నో అనుభవాలు...

మొత్తానికి మాకు పాశ్చాత్య నాటకరంగాన్ని విపులంగా పరిచయం చేసి... నేను ఉత్తరోత్తరా ప్రయోగాత్మక నాటకాలు రాయడానికి దోహదపడ్డ... మా గురుదేవులు... మొదలివారికి... పాదాభివందనాలు.